క్లుప్తంగా

హామీల అమలులో విఫలం

ఆలేరురూరల్ : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సీఎచ్.రాజయ్య, కార్యదర్శి బెజాడి కుమార్‌లుఅన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏఐకెఎంఎస్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, తమ్మిడి అంజయ్య, కొమురయ్య, గోపాల్ రెడ్డి, నర్సింహులు, బీరయ్య పాల్గొన్నారు.

వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఎస్‌డీ నిరంజన్‌వలీ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఎంపీఓ పద్మావతి, ఏపీఓ బి. రమేష్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

మాజీ ప్రజా ప్రతినిధులను సన్మానం



మాజీ ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక మాజీ ఎంపీటీసీ మర్రి వసంతనర్సిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వర్కాల చంద్రశేఖర్‌తో పాటు పలువురు వార్డు సభ్యులను ఆదివారం రాత్రి సీపీఎం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దొనూరి నర్సిరెడ్డి, నాయకులు గుంటోజు శ్రీనివాసాచారి, యాదిరెడ్డి, సుర్కంటి శ్రీనివాసరెడ్డి, పెద్దులు, రామచంద్రం, నాగమణి శంకర్, కొత్త శ్రీకాంత్, మర్రి జయమ్మ జంగారెడ్డి, గాలయ్య పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

రాజాపేట : రాజాపేట ఎస్ఐగా ఎన్. ఉపేందర్ యాదవ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన సుధాకర్‌రెడ్డి బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్తున్న సుధాకర్‌రెడ్డిని పలువురు నాయకులు, పోలీస్ సిబ్బంది సన్మానించారు.

ఎస్ఐకి సన్మానం

గుండాల : బదిలీపై వెళ్తున్న ఎస్ఐ యాకన్నను సోమవారం స్థానిక పోలీసులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్, పీసీలు జహంగీర్, సైదులు, ప్రశాంత్, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అర్బన్‌బ్యాంక్ చైర్మన్‌కు సన్మానం

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు చైర్మన్‌గా ఎన్నికైన తడక రమేశ్‌తో పాటు డైరెక్టర్ సూరెపల్లి రమేశ్‌ను సోమవారం ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు సోమవరపు లక్ష్మీనారాయణ, నర్సింహ, కొంగరి రాజు, కూరపాటి నరేందర్, శ్రీశైలం, రాజు, మహేశ్, స్వామి, కృష్ణ, శ్రీను, నవీన్ పాల్గొన్నారు.

వైకుంఠ రథం బహూకరణ

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్ గ్రామ పంచాయతీకి తాజా మాజీ సర్పంచ్ సంగిశెట్టి వెంకటేష్ 2.50 లక్షల వ్యయంతో తయారు చేయించిన వైకుంఠ రథాన్ని సోమవారం అందజేశారు. తన తండ్రి మాజీ సర్పంచ్ సంగిశెట్టి రాములు జ్ఞాపకార్థం వైకుంఠ రథాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమల శ్రీనివాస్, గుమ్మడి మహేందర్ రెడ్డి. రంగాపురం స్వామి, నాగరాజు,బండి భాను ప్రసాద్,బొమ్మ కళ్యాణ్, బొద్దుల రాములు, సిరిపాక మల్లేష్, మోటే బీరప్ప గుమ్మడి మల్లారెడ్డి, దూసరి రాములు, పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కవిడే సురేష్ కోరారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని గోకారం, జాలుకాల్వ గ్రామాల్లో నిరుద్యోగులు, యువతతో సర్వే నిర్వహించారు.కార్యక్రమంలో యాదగిరి, బాబు, రవి, శ్రీకాంత్, రాజు, నవీన్, గణేష్, బాలరాజు, పరమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

'రామకృష్ణారెడ్డిది నియంతృత్వ ధోరణి'

మోత్కూరు : బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిది నియంతృత్వ ధోరణి అని అందుకే తాము వ్యతిరేకించామని మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగిల్‌విండో చైర్మన్ పదవి కోసం ఆయన, ఆయన కుమారుని కోసం అపవిత్రమైన పొత్తులతో గద్దె నెక్కారని ఆరోపించారు. తండ్రి, కొడుకులు సింగిల్‌విండో చైర్మన్లుగా ఏకపక్షంగా పని చేస్తూ డైరెక్టర్లను బానిసలుగా చూశారని పేర్కొన్నారు. ఆయన దౌర్జన్యాలు, అవినీతి, అక్రమాలకు విసుగుచెంది ఆయన కుమారుడిపై అవిశ్వాసం పెట్టామని తెలిపారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, అవిలుమల్లు, చింతల విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, బద్దం నాగార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు.. వైఎస్సార్

• ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



భువనగిరి టౌన్ : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు



రామన్నపేట : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : చిరస్మరణీయుడు వైఎస్సార్ రాజశేఖర రెడ్డి అని.. ఆయన స్ఫూర్తితోనే ప్రజా పాలన కొనసాగిస్తున్నామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ జయంతి పురిష్కరించుకుని విద్యానగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసిన ఘనత వైఎస్సార్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, టీ పీసీసీ ప్రతినిధి తంగళ్ళపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కూర వెంకటేశం, నాయకులు బెండ లాల్‌రాజు, సత్యనారాయణ, అతహార్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని రామాజీపేట గ్రామంలో సోమవారం దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, వంగపల్లి గ్రామంలోని అమ్మ ఒడి అనాథాశ్రమంలోని మానసిక వికలాంగులు, వృద్ధులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో రామాజీపేట గ్రామశాఖ అధ్యక్షులు కుండె సిద్దులు, వంగపల్లి గ్రామశాఖ అధ్యక్షులు గుర్రం బాలస్వామి, ఉపాధ్యక్షులు నరేష్, మొగిలిపాక శంకర్, యాదగిరి గౌడ్, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ స్మారక భవనంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ గౌడ్, నాయకులు ఎంఏ.ఖయ్యూం, నల్ల నర్సింహ, చెరుకు లింగస్వామి, పందుల రాజేష్, ఊదరి యాదయ్య, రఫీక్‌సోనీ, రాపర్తి వెంకటేశం, జోర్క నాగేష్, దొనకొండ కృష్ణ, మాదని గోపాల్, సురేష్, భద్రం, మహేష్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, డైరెక్టర్ ఎగ్గిరి యాదగిరి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్, ముద్దసాని సిద్దులు, ఎద్దు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సరస్వతి విద్యాలయంలో నిరుపేద విద్యార్థి రాగిరు అరుణ్‌కుమార్‌కు వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని పిన్సిపాల్ పంజాల నర్సయ్య దుస్తులు అందజేశారు.



చౌటుప్పల్ : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వలిగొండ : మండలకేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్, పాశం సత్తి రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, తుమ్మల యుగందర్ రెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, చిలుగురి సతి రెడ్డి, కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, లింగయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు వెల్లంకి, నీర్నెముల గ్రామాల్లో సోమవారం డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ జమీరొద్దిన్, పృథ్వీరాజ్, ఎండీ రెహాన్, ఆకవరపు మధుబాబు, జెల్ల వెంకటేశం, రామిని రమేష్, సాల్వేరు లింగం, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీన్, రిజ్వాన్, శ్రీను, బట్టె సంతోష్, పల్లపు రవి, మీర్జా ఇనాయతుల్లాబేగ్, లవనం సాయి, రవిందర్, చల్ల సత్యప్రకాష్, సురేష్, కోయగూర సైదులు, మత్స్యగిరి, నవీన్ పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురంలో..

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీహెచ్‌సీలో రోగులకు, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుత్త ఉమాదేవి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, కొన్‌రెడ్డి నర్సింహ్మ, జక్కిడి బాలరెడ్డి, కృష్ణ, బాలునాయక్, యాదయ్య, శ్రీనివాస్, శంకర్, యాదయ్య, గోపాల్, చిన్న సోమయ్య పాల్గొన్నారు.

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకన్న, పట్టణ అధ్యక్షుడు కొణతం నరేందర్‌రెడ్డి, నాయకులు చాతరాశి వీరస్వామి, ఎం.డి.సమీర్, గుండు శ్రీను, సమ్మయ్య, బొమ్మగాని ఉప్పలయ్య, బీసు రాములు, పెరంబదూర్ సునీల్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల వ్యాప్తంగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మండలంలోని మైలారం గ్రామంలో వైఎస్సార్ టీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వీ వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పేదలకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్, కోటేష్, మల్లేష్, చంద్రయ్య, శ్రీనివాస్, రాములు, భిక్షపతి, శ్రీ రాములు, వినయ్, సీనయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను సోమవారం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు వట్లోజు వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పేదలకు సుమారు 2క్వింటాళ్ల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం పట్టణ ప్రజలకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కల్వకొలను సతీష్ రాజ్, చొల్లేరు రవి, మాటూరి బాలయ్య, కోనపురం రాజు, గడ్డమీది నవీన్, చింతకింది కృష్ణ, యాదగిరి, నగేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని నిర్వహించారు. మండలంలోని గూడూరు టోల్‌ప్లాజా వద్ద వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులుగౌడ్, శ్యామ్‌గౌడ్, పింగళ్‌రెడ్డి, సత్తిరెడ్డి, బస్వ య్య, నిఖిల్‌డ్డి, వెంకటేష్, బాలకృష్ణగౌడ్, అచ్చయ్యగౌడ్, వాసు తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



వలిగొండ : వైఎస్సార్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



యాదగిరిగుట్ట రూరల్: అమ్మఒడి ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



బీబీనగర్ : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు,

ప్రయాణికులకు ఇబ్బంది కలిగించొద్దు : ఎమ్మెల్యే



ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

సాక్షి,యాదాద్రి : ప్రయాణికులకు ఇబ్బంది కలిగించొద్దని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆర్టీసి ఆర్ఎం, పలు డిపోల మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు నూతన బస్సు సర్వీసులను ప్రారంభించాలని ఆదేశించారు. భువనగిరి మీదుగా హైదరాబాద్ వైపు, వరంగల్ వైపు వెళ్లే బస్సులను బీబీనగర్, ఏయిమ్స్ వద్ద ఆపాలన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చే ప్రతి ఎక్స్‌ప్రెస్ బస్ భువనగిరి, ఆలేరు బస్టాండు వచ్చే విధంగా చూడాలన్నారు. అర్ధరాత్రి వరకు హైద్రాబాద్‌కు, వరంగల్‌కు వెళ్లే విధంగా బస్సు సర్వీసులు ఉండే విధంగా చూడాలన్నారు. నల్లగొండకు భువనగిరి నుంచి వెళ్లే చివరి బస్ స మ యం రాత్రి 10గంటల వరకు పొడిగించాలన్నారు. సమావేశంలో ఉప్పల్, సికింద్రబాద్,చెంగిచర్ల,హయత్‌నగర్,కంటోన్మెంట్, దిల్ సుక్ నగర్, నల్లగొండ, యాదగిరిగుట్ట డిపో మేనేజర్లు, ప్రమోద్‌కుమార్, రమేష్ ఉన్నారు.

వలిగొండ : మండలకేంద్రానికి చెందిన ఎదురుగట్ల నర్సమ్మకు మంజూరైన ఎల్ఓసీని సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్, శ్రీనివాస్ ఉన్నారు.

'డబుల్' ఇళ్లలో వసతులు కల్పించాలని ధర్నా



ఆత్మకూరు(ఎం) : ఆర్ఐకి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం ఆర్ఐ వై. మల్లిఖార్జున రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ాిరచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణరెడ్డి, గర్దాసు బాలయ్య, రమేష్, సారమ్మ, అలివేల, సంతోష, సారమ్మ, రజిత, యాదమ్మ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలి

భువనగిరి : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయా లని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. సోమవారం స్థానిక ఎంఎస్ఆర్ గార్డెన్‌లో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో పార్లమెంటు ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, పార్లమెంటు ప్రబారి పాపారావు, అసెంబ్లీ ప్రబారీ సాంబయ్య, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ ఎను, గూడూరు నారాయణరెడ్డి, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చందా మహేందర్ గుప్తా, శివ, అశోక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్

బీబీనగర్: మండలంలోని అన్నపట్ల గ్రామానికి చెందిన బీజెవైఎం మండల అధ్యక్షుడు కసగోని వంశీగౌడ్ తండ్రి అశోక్‌గౌడ్‌ను సోమవారం మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు జంగారెడ్డి, ప్రభాకర్, పాండు, శ్రీకాంత్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయం

యాదగిరిగుట్ట: రైతుల సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయమని డీసీసీబీ మాజీ చైర్మన్, వంగపల్లి పీఏసీఎస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలం వంగపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నుంచి దీర్ఘకాలిక రుణాలు పొందిన రైతులకు సోమవారం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరి పరిధిలోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో సోమవారం అగర్వాల్ ఐ క్లీనిక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అంపటి శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సరిత, ఎండీ.ఇస్మాయిల్, సాహితి, ప్రియాంక, దివ్య. రాజీవ్, హైమద్, నాగరాజు, అమర్‌నాద్, అమూల్య, పారిజాత, అనిత, మౌనిక, శైలజ, ఏఓ సునీత పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహా చార్యులకు జ్యోతిష్య రత్న అవార్డు



అవార్డు అందుకుంటున్న లక్ష్మీనరసింహా చార్యులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం గ్రామానికి చెందిన కొండోజు లక్ష్మీనరసింహాచార్యులకు జ్యోతిష్య రత్న అవార్డు లభించింది. విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో వేములవాడ రాజరాజేశ్వరి దేవాలయం ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్‌కుమార్‌శర్మ, శృంగేరి శంకర మఠం, శ్రీ మహాలక్ష్మి ఆలయం- పిఠాపురం ధర్మాధికారి ఇంద్రగంటి వెంకటగోపాలకృష్ణశర్మల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

భువనగిరి టౌన్ : ఈ నెల 14న భువనగిరి పట్టణంలోని కుమ్మరివాడలో నిర్వహించనున్న బోనాల ఉత్సవాలకు రావాలని కోరుతూ పలువురు కుమ్మరి సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం తాడూరు కృష్ణయ్య, తాడూరు అంజయ్య, మరీకొండ మల్లేష్, బాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలోని 470 సర్వే నంబర్‌లోని పట్టాభూమిని దేవుని మాన్యం భూములుగా తప్పుడు ప్రచారం చేసి తమపై దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ రైతులు చిలుముల కేశవ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు సోమవారం తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కూడ ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. తమ భూమిని దేవుని మాన్యం భూమిగా చిత్రీకరించి ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.

రక్షణ గోడలు నిర్మించాలి

రామన్నపేట : సిరిపురం నుంచి వెల్మినేడు గ్రామానికి వెళ్లే దారిలో ధర్మారెడ్డిపల్లి కాలువపై ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు వద్ద రక్షణ గోడలు నిర్మించాలని కోరుతూ పలువురు రైతులు, యువకులు సోమవారం కల్వర్టు వద్ద నిరసన వ్యక్తం చేశారు. రక్షణగోడలు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పున్న అమరేందర్, మేక నర్సిరెడ్డి, జానీ, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రజక సంఘం సమన్వయ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా శ్రీధర్

మోటకొండూర్: రజక సంఘం సమన్వయ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా మండల కేంద్రానికి చెందిన వడ్డెబోయిన శ్రీధర్‌ను నియమిస్తూ రజక సంఘం సమన్వయ కమిటీ చైర్మన్ బస్వరాజు శంకర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

పంట రుణాలు మాఫీ చేయాలని వినతి

వలిగొండ : పంట రుణాలు మాఫీ చేయాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ రెడ్డి, బందారపు లింగ స్వామి, కొత్త రాంచంద్రమ్, బందారపు రాములు, మంద నర్సింహ, వెంకటేశం, దానయ్య, ప్రభాకర్, బోడిగ ఆనంద్, పాండు, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

యాదగిరిగుట్ట రూరల్: రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ డిమాండ్ చేశారు. బీజేపీ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ వెంకటేశ్వర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రచ్చ శ్రీనివాస్, కాదూరి అచ్చయ్య, గుండె నర్సింహులు, ప్రభాకర్, గుంటిపల్లి సత్యం, ఆకుల చంద్రమౌళి, శ్యామ్, నరేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరిటౌన్ : గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనుభవ గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సెలక్షన్‌కు ఎంపిక

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన సరస్వతి విద్యాలయం విద్యార్థులు బూడిద శ్రీహర్ష, కోరె మోహిత్ రత్నలు హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో ఈ నెల 11న జరుసున్న రాష్ట్ర స్థాయి సెలక్షన్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ కొమిరిశెట్టి అయిలయ్య అభినందించారు.

అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

భువనగిరిటౌన్ : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని అంగన్‌వాడీ టీచర్స్, వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలు వేరు రమాకుమారి అన్నారు. సోమవారం సీ ఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ ఉపేంద్ర సునీత లక్ష్మీబాయి సరూప పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలి

భువనగిరిటౌన్ : కలెక్టరేట్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది వేతనాలు పెంచాలి సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ లో పనిచేస్తున్న స్వీపర్స్, పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని కోరుతూ అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రేఖ, బాలయ్య నాయకులు వసంత, సంతోష,గిరి, మమత , సునీత, రేణుక, లక్ష్మి, హేమలత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడి బోధనలు ఆచరణీయం



వివేకానందుడి పుస్తకాలతో విద్యార్థులు

రామన్నపేట : వివేకానందుడి బోధనలు ఆచరణీయం ప్రధానోపాధ్యాయుడు స్వామి, యజ్ఞ ఫౌండేషన్ అధ్యక్షుడు పాలెం వెంకటేష్ అన్నారు. సోమవారం యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునిపంపుల ఉన్నత పాఠశాలకు చెందిన 110 మంది విద్యార్థులకు వివేకానంద జీవితం-సందేశం పుస్తకాలను పంపిణీ చేశారు. వివేకానందుడి బోధనలు దేశభక్తిని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యాట మహేందర్, హరినాథ్, బడుగు ఉదయ్, నల్ల భూమిక, కాకులారం రాణాప్రతాప్‌రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి

గుండాల : మండలంలోని నూనెగూడెం-గుండాల గ్రామాల మధ్యన ఉన్న వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజా ప్రతినిధులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. భారీ వర్షాలకు ధ్వంసమైన బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇరు గ్రామాల ప్రజలు, రైతులు వ్యవసాయ పనులకు, ప్రయాణాలకు నోచుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నిధులు కేటాయించి హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలన్నారు. ఆయన వెంట సీపీఎం నాయకులు సత్యానారాయణ, ఎండీ.ఖలీల్, బాలయ్య, యాకన్న పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి

యాదగిరిగుట్ట: యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని యూనియన్ బ్యాంక్ యాదగిరిగుట్ట బ్రాంచ్ మేనేజర్ యం సత్తయ్య అన్నారు. యాదాద్రి దేవస్థానం కౌంటర్‌లో పనిచేసే మెరుగు బాలకృష్ణ ఇటీవల మరణించారు. ఆయనకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్ నుంచి మంజూరైన రూ.10 లక్షలు, ప్రధాన మంత్రి జీవన్ సురక్ష స్కీం నుంచి రూ.2 లక్షల చెక్కును మృతుడి తల్లి మెరుగు పుష్పకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పవన్, క్యాషియర్ సురేష్, సురేష్ ,పరుశురాం పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్‌కు విఫలయత్నం

బొమ్మలరామారం: మండల కేంద్రంలో సోమవారం చైన్‌స్నాచింగ్‌కు విఫలయత్నం జరిగింది. బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామానికి చెందిన మాందారి సుకన్య ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్లి స్వగ్రామానికి కాలినడకన వెళ్తోంది. ఎంపీడీవో కార్యాలయం పక్కన వాటర్ ట్యాంక్ వద్దకు రాగానే బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని యువకులు సుకన్య మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కునే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటా

– బండ్రు శోభారాణి

యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఉమెన్స్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ చైర్‌పర్సన్‌గా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడు రుణపడి ఉంటానని బండ్రు శోభారాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు

ఆర్థికసాయం అందజేత

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన బీజేపీ కార్యకర్త గౌలికార్ నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్‌కుమార్ సోమవారం మృతుడి కుటుంబాన్ని రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్యలు పరామర్శించారు. అనంతరం రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యం, చంద్రమౌళి, నరేష్, శ్యాంసుందర్, బుచ్చిబాబు, అజయ్, సురేష్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామానికి చెందిన నాగిలోల్ సురేష్ ఇటీవల మృతి చెందాడు. మా ఊరు చౌల్లరామరం వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ. రూ.15,616 లను ఆ గ్రూపు సభ్యులు సోమవారం మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో రాయల భాస్కర్ , సుందర్ రావు, ఏసుదాస్, మహేష్ మహేందర్ , కమ్మపాంటి విష్ణు పాల్గొన్నారు.